ఎంఏ లాంగ్వేజెస్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చె ప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలతో పాటు దూరవిద్య ఎంసీఏ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. ఈ రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నా రు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23 వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలన్నారు.

పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీహెచ్డీ కోర్స్ వర్క్ (ప్రీ పీహెచ్డీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ పీహెచ్డీ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లామా ఇన్ రేడియో లాజికల్ ఫిజిక్స్ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షా ఫీజును ఈనెల 25లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

బీఎస్సీ ప్రాక్టికల్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎస్సీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను ఈనెల 24 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను

విజయవంతం చేయాలి

తిరుమలగిరిలో వాల్ పెయింటింగ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేబీ శంకర్ రావు

బొల్లారం, ఏప్రిల్ 19: ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు నివేదిత సాయన్న ఆదేశాల మేరకు శనివారం నాయకులు కేబీ శంకర్‌రావు తిరుమలగిరిలో వాల్ పెయింటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే రజతోత్సవ సభకు తిరుమలగిరి నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. కేసీఆర్ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు శ్రీనివాస్, గిరిబాబు , తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 19: ప్రభుత్వం తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అశోక్ నగర్‌లోని చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన నిర్వహించారు. నూతన స్లాట్ బుకింగ్ విధానాన్ని నిరసిస్తూ డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలను మూసివేశారు. పెన్ డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు.. ఈసందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు ఎస్ఎం శ్రీనివాస్, గిరిబాబులు మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్ విధానం వల్ల ఇప్పటికే తమకు గిరాకీలు లేకుండా పోయాయని, తమ జీవన ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అయిదు రోజులుగా ధర్నా, నిరసన తెలుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని డాక్యుమెంట్ రైటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ల విషయంలో పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ లైక్ ఉల్లా, అశోక్, పులిరాజు, ఈశ్వర్, రాజు, జ్ఞానేశ్వర్, సురేశ్‌యాదవ్, అబ్బయ్య, మొగులు రమేశ్, రాంపల్లి శ్రీనివాస్ గౌడ్, సునీల్, అబ్బయ్య గౌడ్, రూపాదేవి. అన్నపూర్ణ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ..

ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని కోరుతూ శనివారం తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత , తదితరులు

– అడ్డగుట్ట, ఏప్రిల్ 19

అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కు కల్పించాలి

ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

ముషీరాబాద్, ఏప్రిల్ 19: రాష్ట్రంలో ఉన్న అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని దక్షిణాది జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌లో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అసైన్డ్ భూముల హక్కులకై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని, గతంలో ఇందిరాగాంధీ ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమై, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలు మరింత భూమిలేని వారు అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి వీరికి యాజమాన్య హక్కులు కల్పించి.. వారి బతుకులు బాగు చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పేదల ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని మురికివాడలో నిర్మించుకున్నటువంటి ఇండ్లకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివయ్య, ఉపాధ్యక్షులు బింగి రాములు, రుద్రారం శంకర్, సీపీఎం నాయకులు జూలకంటి రంగారెడ్డి, బీజేపీ నేతలు సాంబశివరావు, హమ్మాజీ, జస్టిస్ ఈశ్వరయ్య, జేబీ రాజు, సుదర్శన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాచౌక్‌లో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

చర్లపల్లి, ఏప్రిల్ 19: నిరుద్యోగ యువతీయువకులకు టెక్ మహీంద్రా ఫౌండేషన్, ఈసీఐఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సంస్థ ప్రతినిధి నాగరాజు పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలో ఆయన మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నాలుగు నెలల పాటు ఉంటుందని, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, కమ్యూనిటికేట్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, సాఫ్ట్‌స్కిల్స్, ట్యాలీ, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. 18నుంచి 27సంవత్సరాలు కలిగి ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిల్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు ఈసీఐఎల్‌లోని టెక్ మహీంద్రాఫౌండేషన్ కార్యాలయం, ఫోన్ నంబర్లు 910005 6583, 8885512037లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ

చిక్కడపల్లి, ఏప్రిల్ 19: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కందరికృష్ణ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ సౌజన్యంతో శనివారం బాగ్‌లింగంపల్లిలోని వీఎస్టీ పార్కులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు శంకర్ ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, వాకర్స్ నాగభూషణం, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

చిక్కడపల్లి : ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలని ,తప్పకుండా హెల్త్ చెకప్ చేయించుకోవాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పీవీ నిరంజన్ రెడ్డి అన్నారు. వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో కిమ్స్, సన్‌షైన్ హాస్పిటల్ సౌజన్యంతో బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మురళీకృష్ణ, డాక్టర్ సునీల్ స్కైలాబ్ బాబు పాల్గొన్నారు

ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు..

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 19 : చిలకలగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉన్నత పాఠశాలకు వెళ్తున్న ఐదవ తరగతి విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు శనివారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అయేషా అంజుమ్, మల్లీశ్వరి, హసీనా బేగం, సాలెహ, షాహిన్ సుల్తానా, పుష్పలత, శిరీష, రోజ, దివ్య పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి

సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

బొల్లారం, ఏప్రిల్ 19: విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ఆపరేషన్ , మెయింటన్స్ (లైన్ మెన్/జూనియర్ లైన్ మెన్ ఇతరులు) సిబ్బంది, ఆర్టిసన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వీరు సంస్థకు వెన్నెముక లాంటి వారని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్‌డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్ కేజేఆర్ గార్డెన్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ..ఈ యాసంగి పంటల సీజన్‌లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిందని, ఈ ఏడాది మార్చి 20న 17162 మెగావాట్ల రికార్డు స్థాయి డిమాండ్‌ను ఎదుర్కొన్నామన్నారు. ఇంతగా డిమాండ్ పెరిగినా ఎలాంటి సమస్యలు లేకుండా సరఫరా అందించడం జరిగిందన్నారు. పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరాకు రూరల్ సర్కిల్స్ సిబ్బంది ఎంతగానో కృషి చేశారని, ఏ ఒక్క రైతుకు కూడా విద్యుత్ సంబంధిత సమస్యలు లేకుండా చూశారని రూరల్ సర్కిళ్ల సిబ్బందిని కొనియాడారు. ఈ సమావేశంలో సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్లు డా.నరసింహులు, నందకుమార్, సాయిబాబా, చీఫ్ ఇంజినీర్ చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజినీర్లు గోపయ్య, వెంకన్న, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, ఆర్టిజన్, ఇతర కార్మికులు దాదాపు 1400 మంది పాల్గొన్నారు.

సప్లై చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌసింగ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ

అమీర్‌పేట, ఏప్రిల్ 19: టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు లాజిస్టిక్స్‌కు చెందిన సప్లై చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌసింగ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అకాడమీ కోఆర్డినేటర్ దీప్తి తెలిపారు. ఉచిత తరగతిగది ఆధారిత శిక్షణను 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, ఏదైనా గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. మరిన్ని వివరాలకు ఎర్రగడ్డ రైతు బజార్ ఎదురుగా ఉన్న సెయింట్ థెరిసా చర్చి కాంపౌండ్ ఆవరణలోని టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ కార్యాలయంలో సంప్రదించాలని లేదా ఫోన్: 7337332608/06లో సంప్రదించాలని కోఆర్డినేటర్ దీప్తి కోరుతున్నారు.

వ్యాపారి హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ముషీరాబాద్, ఏప్రిల్ 19: అప్పుగా తీసుకున్న డబ్బులు అడిగినందుకు ఫైనాన్స్ వ్యాపారిని కత్తితో పొడిచి హత్యచేసి సంపులో పడేసిన కేసులో నిందితుడిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ముషీరాబాద్‌కు చెందిన ఫైనాన్స్ వ్యాపారి సత్నం సింగ్(59) .. బోయిగూడకు చెందిన నయాన్ చంద్రనాయక్‌కు డబ్బులు అప్పుగా ఇచ్చాడు. అయితే తీసుకున్న డబ్బులను అడగడానికి వ్యాపారి.. చంద్రనాయక్ ఇంటికి వెళ్లాడు. డబ్బు విషయమై అడగగా మాటమాట పెరగడంతో సత్నం సింగ్‌ను కత్తితో పొడిచి ఆపై మృత దేహాన్ని సంపులో పడేసి నగలతో పారిపోయాడు. కాగా .. ఆర్టీసీ క్రాస్ రోడ్‌కు చెందిన గుర్దీప్ సింగ్ తన మేనమామ సత్నం సింగ్ కనిపించడం లేదంటూ ఈనెల 5న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఫోన్ కాల్ డేటా, సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు చంద్రనాయక్‌ను శనివారం అరెస్ట్ చేశారు. ముషీరాబాద్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రసాద్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ-శ్రమ్ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి

జిల్లా న్యాయసేవాధికారి అబ్దుల్ జావిద్ పాషా

చిక్కడపల్లి, ఏప్రిల్ 19: కార్మికులందరూ ఈ-శ్రమ్ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికారి అబ్దుల్ జావిద్ పాషా అన్నారు. కార్మికులకు సామాజిక భద్రత కోసం ఐసీఎస్ఏఐ లా స్కూల్, హైదరాబాద్‌కు చెందిన లీగల్ ఎయిడ్ సొసైటీ, తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫార్మ్ వర్కర్స్ యూనియన్, తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో ఈ శ్రమ్ కార్డు నమోదు, పంపిణీపై శనివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని తెలంగాణ కార్మిక కమిషనర్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి అబ్దుల్ జావిద్ పాషా మాట్లాడుతూ.. ప్రతి గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికుడు ఈ శ్రమ్ పథకంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. 200 మంది గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికులకు ఈ శ్రమ్ కార్డులు అందజేశారు. ప్రొ.అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. ఈశ్రమ్ పథకం , బీమా అవసరం, ప్రయోజనాలు గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికుల భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫార్మ్ వర్కర్స్ యూనియన్ స్థాపక అధ్యక్షుడు షేక్ సలౌద్దీన్, హైదరాబాద్ కార్మిక శాఖ ఉప సీఈఓ ప్రమోద్ రెడ్డి, డా. ఎస్.కన్నన్ , ఐసీఎఫ్ఏఐ లా స్కూ ల్ లీగల్ ఎయిడ్ సభ్యులు, ప్రొఫెసర్ రవిశేఖర్‌రాజు , తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులు అందజేస్తున్న జిల్లా న్యాయసేవాధికారి అబ్దుల్ జావిద్ పాషా

డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న డ్రైవర్లు

చిక్కడపల్లి, ఏప్రిల్ 19: రవాణారంగంలో ఉన్న ప్రతీ డ్రైవర్ కార్మికునికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవాణారంగ డ్రైవర్ కార్మికుల సంక్షేమ బోర్డు సాధాన సమితి అధ్యక్ష , ప్ర ధాన కార్యదర్శులు రవిగౌడ్, సతీశ్‌లు డిమాండ్ చేశారు. రవాణారంగ డ్రైవర్ కార్మికు ల సంక్షేమ బోర్డు సాధన సమితి ఆధ్వర్యం లో శనివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మికశాఖ కార్యాలయం వద్ద డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ లెక్కల ప్రకారం నైపుణ్యం కలిగిన డ్రైవర్ కార్మికులు 12 లక్షలు మంది ఉండగా, అనధికారికంగా మరో 8 లక్షల మంది ఉన్నారని తెలిపారు. డ్రైవర్ కార్మికుల ప్రమాదాల శాతం అధికమని, మరణాల శా తం కూడా ఎక్కువ అని ఆందోళన వ్యక్తం చే శారు. అంగవైకల్యం పొందుతున్నవారి శాతం అధికంగా ఉందని, అతి తక్కువ వయసులో అనారోగ్యం పాలవుతున్నవారి శాతం కూడా అధికంగా ఉందని అన్నారు.. ప్రాణాలు పోతే డ్రైవర్ కార్మికుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏ ర్పాటు చేయాలి, డ్రైవర్లను ప్రత్యేకంగా గుర్తించాలని, డ్రైవర్ కార్మికుల సంఘాలతో కార్మిక శాఖ, ప్రభుత్వం చర్చలు జరపాలి డి మాండ్ చేశారు. అనంతరం కార్మిక శాఖ సం యుక్త కమిషనర్ చంద్రశే ఖర్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజు గౌడ్, కొండల్ రెడ్డి, మహేశ్ ముదిరాజ్, తిరుపతి యాదవ్, స్వామి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

బ్యాడ్మింటన్ అంపైర్లు కావలెను

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్ర బ్యా డ్మింటన్‌అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అంపైరింగ్ బాధ్యతలు నిర్వహించేందుకు నూతన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నటు టెక్నికల్ అఫీషియల్స్ కమిటీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సెక్రటరీ కారెడ్ల శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈనెల 26 తేదీ నుంచి 29 వరకు అర్హత పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. విద్యా అర్హతలు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉండాలని తెలిపారు. టోర్నమెంట్ బాధ్యతలు తీసుకున్నవారికి ఆరోజు ప్రకారం గౌరవ వేతం ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9848015443 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

బన్సీలాల్ పేట, ఏప్రిల్ 19 : తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ ఐజాక్ న్యూటన్ (ఉస్మానియా మెడికల్ కాలేజీ), ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అజయ్ కుమార్‌గౌడ్ (గాంధీ మెడికల్ కాలేజ్), చైర్మన్‌గా డాక్టర్ మదన్‌కుమార్(కాకతీయ మెడికల్ కాలేజ్)లు నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా దీపాంకర్, అన్వేశ్, అజయ్ కుమార్, గిరిప్రసాద్, సాయికృష్ణ, జితిన్, హేమంత్, కోశాధికారిగా రాకేశ్, స్టీఫెన్, అధికార ప్రతినిధిగా వినయ్‌కుమార్, మురళీధర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 33 ప్రభుత్వ వైద్య కళాశాలనుంచి రాష్ట్ర నూతన కమిటీలో ప్రాతినిధ్యం కల్పించామని అన్నారు. తొలిసారిగా రాష్ట్రాన్ని ఎనిమిది జోన్లుగా విభజించి అన్ని వైపుల నుంచి జూనియర్ డాక్టర్ల సమస్యలు రాష్ట్ర కమిటీకి చేరే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించడంలో నూతన కమిటీ కృషి చేస్తుందని అన్నారు. సీనియర్ల సలహాలు స్వీకరిస్తూ, జూనియర్లను కలుపుకొని పోతూ, తమ సమస్య ల పరిష్కార దిశగా పోరాటం చేస్తామని తెలిపారు. చాలా వైద్య కళాశాలల్లో సరైన సదుపాయాలు లేక, వైద్య విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తమ నూతన కమిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు.

జూడా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఐజాక్ న్యూటన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్

ఎమ్మెల్యే ఆదేశాలతో తాగునీటి సమస్య